క్లుప్తంగా

బాలదుర్గమ్మ ఆలయానికి మైక్‌సెట్ బహూకరణ



దేవరపల్లిలో బాలదుర్గమ్మ ఆలయానికి మైక్‌సెట్‌ను అందజేస్తున్న దాతలు

దేవరపల్లి: దేవరపల్లిలోని బాలదుర్గమ్మ ఆలయాభివృద్ధికి పలువురు దాతలు వివిధ రూపాల్లో సహాయ, సహకారాలు అందిస్తున్నారు. శుక్రవారం దేవరపల్లికి చెందిన తీగెల లక్ష్మీనారాయణ, గాయత్రి దంపతులు రూ.32 వేలు విలువ గల మైక్‌సెట్‌ను, నారాయణ విశ్వేశ్వరరావు, లక్ష్మీరాణి దంపతులు గర్భాలయంలో రూ.30 వేల వ్యయంతో గ్రానైట్ ఏర్పాటు చేశారు. కరుటూరి శ్రీనివాస్, సత్యవాణి దంపతులు డమరుకంను ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు. గోపాలపురం మండలం గుడ్డిగూడెంకు చెందిన సీమనూరి దుర్గారావు, లక్ష్మీదుర్గ దంపతుల ఇద్దరు కుమారులను వేర్వేరుగా పటిక బెల్లంతో తులాభారం వేసి మొక్కు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ పైడికొండల సత్యనారాయణ, కామిశెట్టి దుర్గారావు, భక్తులు, ఆలయ కమిటీ సభ్యులు, దాతలు పాల్గొన్నారు.

ముమ్మరంగా వాహన తనిఖీలు



నిడదవోలు డిగ్రీ కళాశాల రోడ్డులో తనిఖీ చేస్తున్న ఎన్నికల అధికారుల బృందం

నిడదవోలు : సార్వత్రిక ఎన్నికలను పారదర్శకంగా నిర్వహించేందుకు ఎన్నికల కమిషన్ ఆదేశాలతో వాహనాలను ముమ్మరంగా తనిఖీ చేస్తున్నారు. నిడదవోలు ఎన్నికల ఫ్లయింగ్ స్క్వాడ్ అధికారి కె.సుజాత తన బృందంతో కలిసి శుక్రవారం పలు ప్రాంతాల్లో వాహనాలను ముమ్మరంగా తనిఖీ చేపట్టారు. రవాణా వాహనాలు, కార్లు, ద్విచక్ర వాహనాలను క్షుణంగా తనిఖీ చేశారు. పట్టణంలో నిడదవోలు–చాగల్లు, నిడదవోలు –యర్నగూడెం ప్రధాన రహదార్లతో పాటు మండలంలోని పెండ్యాల, డి. ముప్పవరం ప్రధాన రహదార్లపై వాహనాలను తనిఖీ చేసి వాటిని వీడియో తీయిస్తున్నారు.

సాయుధ దళాల కవాతు



నిడదవోలులో కవాతు నిర్వహిస్తున్న సాయుధ దళాలు

నిడదవోలు : సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో నిడదవోలు సర్కిల్ పోలీసులు, కేంద్ర సాయుధ బలగాలు పట్టణంలో శుక్రవారం కవాతు నిర్వహించారు. పట్టణంలో వైఎస్సార్ కాలనీ, నెహ్రూనగర్ మీదుగా ఈ కవాతు సాగింది. ఈ సందర్భంగా పట్టణ ఎస్సై మాట్లాడుతూ పులపా అప్పారావు శాంతియుత వాతావరణంలో ప్రజలు ఓటు హక్కు వినియోగించుకునేందుకు పోలీసు శాఖ అన్ని విధాలా అండగా నిలుస్తోందన్నారు.


ప్రశాంత ఎన్నికలకు సహకరించండి



తాడిపర్రులో ప్రజలతో మాట్లాడుతున్న ఎస్సై అప్పలరాజు

ఉండ్రాజవరం: సార్వత్రిక ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు సహకరించాలని ఎస్సై కె.అప్పలరాజు కోరారు. మండలంలో తాడిపర్రులో శుక్రవారం కేంద్ర సాయుధ బలగాలు, స్థానిక పోలీసులు సంయుక్తంగా ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ ప్రజలు ఎలాంటి భయం, ప్రలోభాలకు గురి కాకుండా స్వేచ్ఛగా ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. సమస్యాత్మక గ్రామాలను గుర్తించి అక్కడ ప్రశాంతంగా ఎన్నికల నిర్వహణకు అవసరమైన చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో సచివాలయ కార్యదర్శి సత్యనారాయణ, వీఆర్వో లక్ష్మీ నరసమ్మ పాల్గొన్నారు.

కోతుల దాడిలో విద్యార్థికి గాయాలు



సయ్యద్ అమన్

గోపాలపురం: కోతుల దాడిలో విద్యార్థికి గాయాలైన ఘటన గోపాలపురం జామియా మసీదు వద్ద జరిగింది. వివరాల ప్రకారం శుక్రవారం వాదాలకుంట రోడ్డులోని జామియా మసీదు వద్ద ఉంటున్న సయ్యద్ అమన్ తొమ్మిదో తరగతి చదువుతున్నాడు. తాను ఉంటున్న మొదటి అంతస్తుకు వెళుతుండగా సుమారు 10 కోతులు అతనిపై దాడి చేశాయి. అమన్ మొదటి అంతస్తు నుంచి కింద పడిపోవడంతో చేతికి, కాలికి తీవ్రగాయాలైనట్లు తల్లిదండ్రులు తెలిపారు. కోతులను ఊరి నుంచి బయటకు పంపాలని గ్రామస్తులు కోరుతున్నారు.

అన్నదాతకు అండగా..

వైఎస్సార్ రైతు భరోసా

- నియోజకవర్గంలో 21.334 మంది రైతులకు ప్రయోజనం
- ఎన్నికల హామీ ప్రకారం రైతన్నలకు ఆర్థిక సాయం
- నాలుగేళ్లలో రైతుల ఖాతాలకు రూ.115.20 కోట్లు జమ



పెరవలి: రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వైఎస్సార్ రైతు భరోసా పథకం రైతులు, కౌలు రైతుల కళ్లల్లో ఆనందాన్ని నింపింది. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి మాటమీద నిలబడే వ్యక్తి అని, నాలుగేళ్లుగా సాగుకు అందిస్తున్న సాయం కళ్లారా చూస్తున్నామని రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. రాజకీయ పార్టీలు, వర్గాలతో సంబంధం లేకుండా రైతులందరికీ ఈ పథకం వర్తింపజేయడం దీనికి ఉదాహరణ అని పలువురు అంటున్నారు. ప్రతి రైతుకి న్యాయం జరిగేలా ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని వైఎస్సార్ సీపీ ప్రభుత్వం నెరవేర్చింది.

పెట్టుబడికి కొండంత భరోసా

ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఇచ్చిన హామీ ప్రకారం సాగుకి ముందుగానే అంటే మే నెలలోనే రైతులకు ప్రభుత్వం పెట్టుబడి సాయం అందించారు. రైతులకు ఏడాదికి రూ.13,500 చొప్పున అందించారు. ఈ ఏడాది మొదటి విడతలో కేంద్రం వాటా రూ.2 వేలు, రాష్ట్రం రూ.5,500 చొప్పున మొత్తం రూ.7,500 రైతు ఖాతాలకు మే నెలలోనే జమ చేసేవారు. రెండవ విడతగా రూ.4వేలు చొప్పున మూడవ విడతగా రూ.2 వేలు చొప్పున రైతులకు పంట మాసూళ్ల చేయటానికి ఎటువంటి ఇబ్బంది లేకుండా సాయం అందిండంతో రైతులు ఆనందంతో మాసూళ్ల చేసుకునేవారు.

రైతు భరోసా ఎంత మందికి లబ్ధి

నాలుగేళ్లలో నియోజకవర్గంలో నిడదవోలు, పెరవలి, ఉండ్రాజవరం మండలాల పరిధిలో 21,334 మంది రైతులు ఈ పథకం ద్వారా ప్రయోజనం పొందారు. పంట వేయక ముందుగానే పెట్టుబడి సాయం కింద మే నెలలోనే రైతులకు మొదటి విడతగా రూ.16 కోట్లు, రెండవ విడతగా రూ.8,53,36,000, మూడవ విడతగా 2 వేలు చొప్పున రూ.4,26,68,000 21,334 మంది రైతుల ఖాతాల్లో జమ చేసేవారు. ఇలా ఏటా ఒక్కొక్క రైతుకి రూ.13,500 చొప్పున నాలుగేళ్లలో 21,334 మంది రైతులకు రూ.115.20 కోట్లు సాయం అందించటంతో రైతులకు ఖరీఫ్, రబీ పంటలకు ఇబ్బంది లేకుండా పెట్టుబడి సాయం ప్రభుత్వం అందించింది.

రైతుల పాలిట కల్పతరువు



సాగు సమయంలో రైతు భరోసా ద్వారా వచ్చే నగదు కొండంత అండగా ఉంటోంది. రైతుల కష్టాలు గుర్తించి భరోసా కల్పించడం వల్ల ఎక్కువ మందికి ప్రయోజనం కలుగుతోంది. ఈ పథకం రైతుల పాలిట కల్పతరువుగా మారింది.

– మేడపాటి సూర్రెడ్డి, రైతు, అజ్జరం

రైతులకు చేయూత



వైఎస్సార్ రైతు భరోసా పథకం రైతులకు చేయూతనిస్తోంది. ఏటా సాగు ఖర్చుకు ఉపయోగపడుతోంది. ఈ పథకం దేశంలో ఎక్కడా లేని విధంగా అమలవడం ఎంతో ఆనందాన్నిస్తోంది. భూయజమానులకు ఇబ్బంది లేకుండా కౌలు రైతులకు కూడా రైతు భరోసా పథకం వర్తింపజేయటం రైతుల పట్ల జగన్‌కున్న అభిమానం రుజువు చేసింది.

– బొలిశెట్టి వెంకటేశ్వరరావు, రైతు, అన్నవరప్పాడు

రైతుల ఆనందాన్ని చూశాను



వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో రైతుల ఆనందాన్ని చూశాను. జగన్ పాదయాత్రలో రైతులకు ఇచ్చిన హామీ మేరకు రైతు భరోసా పథకాన్ని అమలు చేశారు. మే నెలలోనే పెట్టుబడి సాయం, కోతల సమయంలో ఆర్థిక సాయం అందించి రైతుల కళ్లల్లో ఆనందాన్ని నింపారు. ప్రజలకు మేలు చేసే నాయ కుడు జగన్ ప్రభుత్వంలో తాను భాగస్వామినైనందుకు చాలా ఆనందంగా ఉంది. ప్రజా సేవ చేస్తే పది కాలాల పాటు చెప్పుకునే విధంగా పని చేశాం.

– జి.శ్రీనివాస్ నాయుడు, వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి, నిడదవోలు

వైఎస్సార్ సీపీ యువజన విభాగం ఉపాధ్యక్షుడిగా నాని



తాళ్లపూడి: తూర్పుగోదావరి జిల్లా వైఎస్సార్ సీపీ యువజన విభాగం ఉపాధ్యక్షుడిగా నియమిస్తూ తనకు ఉత్తర్వులు అందాయని అన్నదేవరపేట గ్రామానికి చెందిన పప్పోప్పుల నాని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన శుక్రవారం ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పలువురు వైఎస్సార్ సీపీ నాయకులు నానికి అభినందనలు తెలిపారు.

జిల్లా ప్రధాన కార్యదర్శిగా కనకరాజు



దేవరపల్లి: వైఎస్సార్ సీపీ యువజన విభాగం తూర్పు గోదావరి జిల్లా ప్రధాన కార్యదర్శిగా దేవరపల్లి మండలం యర్నగూడెంకు చెందిన పోతుల కనకరాజు నియమితులయ్యారు. ఈ మేరకు పార్టీ కేంద్ర కార్యాలయం నుంచి ఉత్తర్వులు జారీ చేశారు. యర్నగూడెం సొసైటీ త్రీమెన్ కమిటీ చైర్‌పర్సన్‌గా కనకరాజు పని చేశారు.

జిల్లా యువజన విభాగం జాయింట్ సెక్రటరీగా తాత రాఘవ



చాగల్లు: వైఎస్సార్ సీపీ జిల్లా యువజన విభాగం జాయింట్ సెక్రటరీగా చాగల్లు మండలం చిక్కాలకు చెందిన తాత రాఘవ నియామకం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రాఘవ మాట్లాడుతూ పార్టీలో కష్టపడిపని చేసిన తనకు గుర్తింపు ఇచ్చి, జాయింట్ సెక్రటరీగా నియమించడం సంతోషంగా ఉందన్నారు. తనకు ఈ పదవి రావడంలో కృషిచేసిన రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు ఎస్.రాజీవ్‌కృష్ణ, నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి తలారి వెంకట్రావుకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. 2024లో పార్టీ విజయానికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని తెలిపారు. హర్షం వ్యక్తం చేసిన వారిలో ఎంపీపీ మట్టా వీరాస్వామి, జెడ్పీటీసీ గారపాటి విజయ దుర్గ శ్రీనివాస్, ఎంపీటీసీ పిల్లి తిరుమల రావు, అతి రాస కార్పొరేషన్ డైరెక్టర్ సంసాని రమేష్ ఉన్నారు.

ఫ్యాన్ ప్రభంజనం ఖాయం

– ఎమ్మెల్యే జి.శ్రీనివాస్‌నాయుడు



సింగవరంలో ఇంటింటికీ వెళ్లి సంక్షేమ పథకాలు వివరిస్తున్న ఎమ్మెల్యే జి.శ్రీనివాస్‌నాయుడు

నిడదవోలు రూరల్: సార్వత్రిక ఎన్నికల్లో రాష్ట్ర వ్యాప్తంగా మరోసారి ఫ్యాన్ ప్రభంజనం ఖాయమని ఎమ్మెల్యే జి.శ్రీనివాస్‌నాయుడు దీమా వ్యక్తం చేశారు. నిడదవోలు మండలం సింగవరం గ్రామంలో శుక్రవారం ఇంటింటికీ వెళ్లి ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదల అభ్యున్నతి కోసం సీఎం వైఎస్ జగనన్న నవరత్నాల పథకాలు అమలు చేశారన్నారు. ప్రస్తుతం అందిస్తున్న సంక్షేమ పథకాలు కొనసాగాలంటే మరోసారి వైఎస్సార్ సీపీని ఆశీర్వదించాలని కోరారు. ఎన్నికల సమయంలో మాయ మాటలు చెప్పి మళ్లీ మోసగించేందుకు వస్తున్న చంద్రబాబు, పవన్‌కల్యాణ్ హామీలను నమ్మి మోసపోవద్దని సూచించారు. ఐదేళ్లుగా అవినీతికి తావులేకుండా అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇంటి వద్దకే సంక్షేమ పథకాలు అందించామన్నారు. రెండు ఓట్లు ఫ్యాన్ గుర్తుపై వేసి భారీ మెజార్టీలతో గెలిపించాలని శ్రీనివాస్‌నాయుడు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షుడు పెన్మెత్స చందు, వైఎస్సార్ సీపీ నాయకులు ముదునూరి జగదీష్ వర్మ, భాషా, సతీష్, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

పేదల పక్షాన నిలిచిన వైఎస్సార్ సీపీని గెలిపిద్దాం



నిడదవోలులో పథకాల బ్రోచర్ అందిస్తున్న మున్సిపల్ చైర్మన్ భూపతి ఆదినారాయణ

నిడదవోలు రూరల్: పేదల పక్షాన నిలిచిన వైఎస్సార్ సీపీని వచ్చే ఎన్నికల్లో భారీ మెజార్టీలతో గెలిపించాలని మున్సిపల్ చైర్మన్ భూపతి ఆదినారాయణ కోరారు. నిడదవోలులోని 25వ వార్డులో వైఎస్సార్ సీపీ ఎంపీ అభ్యర్థి గూడూరి శ్రీనివాస్, ఎమ్మెల్యే అభ్యర్థి జి.శ్రీనివాస్‌నాయుడికి మద్దతుగా ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. నిడదవోలు పట్టణాన్ని అభివృద్ధి చేసి చరిత్ర సృష్టించిన వైఎస్సార్ సీపీ ప్రభుత్వానికి అండగా ఉండాలని కోరారు. ప్రచారంలో వైఎస్సార్ సీపీ పట్టణ అధ్యక్షుడు ముంగంటి కృపానందం, నియోజకవర్గ బూత్ ఇన్‌ఛార్జ్ గాజుల రంగారావు, వైస్ చైర్మన్ గంగుల వెంకటలక్ష్మి, కౌన్సిలర్లు గోపిరెడ్డి శ్రీనివాస్, బిర్రే పార్వతి, లక్ష్మి, ఆకుల ముకుంద, ఉసురుమర్తి జాన్‌బాబు, కొత్తపల్లి సుప్రియ, ఆరుగొల్లు వెంకటేశ్వరరావు, నాయకులు గంగుల గోపి యాదవ్, ఆడపా ఏడుకొండలు, రాజా పాల్గొన్నారు.

ప్రశాంతంగా 'పది' పరీక్షలు

దేవరపల్లి: పదవ తరగతి పరీక్షలు దేవరపల్లి మండలంలోని ఐదు కేంద్రాల్లో ప్రశాంతంగా కొనసాగుతున్నాయి. శుక్రవారం నిర్వహించిన గణితం (మ్యాథ్స్) పరీక్షకు 78 మంది విద్యార్థులు హాజరుకాలేదని మండల విద్యాశాఖ అధికారులు ఎం. తిరుమలదాస్, కె.ఆర్.ఎస్.వి.వి. అప్పారావు తెలిపారు. 1,072 మంది విద్యార్థులకు 994 మంది హాజరైనట్లు తిరుమలదాస్ తెలిపారు. వీరిలో రెగ్యులర్ విద్యార్థులు 934 మందికి 912 మంది, గతంలో ఫెయిలైన విద్యార్థులు 138 మందికి 82 మంది పరీక్ష రాసినట్లు ఆయన తెలిపారు. ఐదు కేంద్రాల్లో 92.64 శాతం విద్యార్థులు పరీక్షకు హాజరైనట్లు ఆయన తెలిపారు. రెగ్యులర్ విద్యార్థులు 97.64 శాతం, సప్లమెంటరీ విద్యార్థులు 59.42 శాతం హాజరైనట్లు ఆయన తెలిపారు.

గణితం పరీక్షకు 239 మంది గైర్హాజరు

నల్లజర్ల: మండలంలో పదో తరగతి పరీక్షలు నిర్వహిస్తున్న 7 సెంటర్లలో శుక్రవారం గణితం పరీక్షకు 239 మంది గైర్హాజరైనట్లు ఎంఈఓ భగవతి తెలిపారు. 1,395 మంది హాజరుకావాల్సి ఉండగా 1,156 మంది హాజరైనట్లు తెలిపారు.

నేడు మలకపల్లిలో వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి పర్యటన

కొవ్వూరు: వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి తలారి వెంకట్రావు శనివారం తాళ్లపూడి మండలం మలకపల్లిలో ప్రజా ఆశ్వీరవాదం పేరుతో గ్రామంలో పర్యటించి ప్రజల సమస్యలు తెలుసుకుంటారని నాయకులు తెలిపారు. ఉదయం తొమ్మిది గంటల నుంచి ఈ కార్యక్రమం ప్రారంభమవుతుందన్నారు. నియోజకవర్గం పరిధిలోని వైఎస్సార్ సీపీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు ఈ కార్యక్రమానికి హాజరు కావాలని ఎమ్మెల్యే కార్యాలయం సిబ్బంది పేర్కొన్నారు.

ఏప్రిల్ 5 నుంచి ధాన్యం కొనుగోళ్లు ప్రారంభం



కొవ్వూరులో నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతున్న తహసీల్దార్ కె.మస్తాన్

కొవ్వూరు: ఏప్రిల్ ఐదో తేదీ నుంచి మండలంలో రబీ సీజన్ ధాన్యం కొనుగోళ్లు ప్రారంభించనున్నట్లు తహసీల్దార్ కె.మస్తాన్ ప్రకటించారు. మండల పరిషత్ సమావేశ మందిరంలో శుక్రవారం ధాన్యం కొనుగోళ్లపై రైస్ మిల్లర్లు, రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ధాన్యం సేకరణకు అవసరమైన గోనె సంచుల ఏర్పాటు, లేబర్ ఛార్జీలు, రవాణా వాహనాలు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ప్రతి ట్రాన్స్‌పోర్టు వాహనానికి కచ్చితంగా జీపీఆర్ఎస్ అమర్చుకోవాలన్నారు. ధాన్యం సేకరణకు పంట నమోదు తప్పనిసరి అన్నారు. కనీస మద్దతు ధర ఏ గ్రేడ్ రకం క్వింటా రూ.2,203, కామన్ వెరైటీ రూ.2,183 చొప్పున కొనుగోలు చేయనున్నట్లు ప్రకటించారు. ఎంపీడీవో కె.సుశీల, మండల వ్యవసాయ శాఖాధికారి ఏ.గంగాధర రావు, పీఏసీఎస్ కార్యదర్శులు, సివిల్ సప్లయీస్ అధికారులు, రైస్ మిల్లర్లు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ చిన్నారులు పాఠశాలల్లో చేరిక



వేళ్లచింతలగూడెం అంగన్‌వాడీ సెంటర్ నుంచి పాఠశాలల్లో చేరిన విద్యార్థులతో సీఆర్‌పీ నాగరాజు

గోపాలపురం: ఐదేళ్లు దాటిన ప్రతి చిన్నారిని అంగన్‌వాడీ సెంటర్ నుంచి ప్రభుత్వ పాఠశాలలో చేర్పించే విధంగా కృషి చేస్తున్నట్లు మండల రీసోర్స్ పర్సన్ కొయ్య నాగరాజు చెప్పారు. శుక్రవారం మండలంలోని వేళ్లచింతలగూడెం అంగన్‌వాడీ సెంటర్‌లోని 10 మంది ఐదేళ్లు దాటిన విద్యార్థులను పాఠశాలల్లో చేర్పించినట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అనేక సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులై ప్రభుత్వ పాఠశాలల్లో తమ పిల్లలను చేర్పించేందుకు తల్లిదండ్రులు ఆసక్తి చూపుతున్నారని ఆయన చెప్పారు. ఇప్పటి వరకూ బడిబయట ఉన్న సుమారు 250 మంది విద్యార్థులను బడిలో చేర్పించి వారికి విద్యాబోధన అందిస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్త కె హేమలత, ఆయా పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీకే ప్రజా ఆశీర్వాదం

- ప్రతి ఇంటికీ సంక్షేమ పథకాలతో లబ్ధి
- వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి తలారి వెంకటరావు



మలకపల్లిలో బ్రోచర్ అందిస్తున్న వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి తలారి వెంకటరావు

తాళ్లపూడి: ఎన్ని కూటములు జత కట్టినా ప్రజల ఆశీర్వాదం ముఖ్య మంత్రి జగన్‌మోహన్ రెడ్డికే ఉందని మళ్లీ ఆయన సీఎం కావడం ఖాయమని కొవ్వూరు వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి తలారి వెంకటరావు అన్నారు. మండలంలోని మలకపల్లిలో శుక్రవారం పార్టీ నాయకులు కుంటముక్కల కేశవనారాయణ ఆధ్వర్యంలో తలారి వెంకటరావు ప్రజా ఆశీర్వాద యాత్రలో భాగంగా గ్రామంలో పర్యటించారు. ఈ సందర్భంగా గ్రామంలో ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం ద్వారా అందిన సంక్షేమ పథకాల లబ్ధి అడిగి తెలుసుకుని వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా తలారి వెంకటరావు మాట్లాడుతూ ఈ ఐదేళ్ల కాలంలో ప్రతి ఇంటికీ సంక్షేమ పథకాలు అందించామని రాబోయే ఎన్నికలలో మద్దతుగా నిలవాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ జొన్నకూటి పోశిరాజు, జెడ్పీ వైస్ చైర్‌పర్సన్ పోశిన శ్రీలేఖ, మండల కన్వీనర్‌కాకర్ల వెంకటేశ్వరరావు, సొసైటీ అధ్యక్షుడు కుంటముక్కల కేశవనారాయణ, మాజీ ఏఎంసీ చైర్మన్ వల్లభశెట్టి శ్రీనివాస్, సర్పంచ్‌లు కొమ్మిరెడ్డి పరశురామారావు, ఎల్లిన శివ, నాయకులు నామా ప్రకాశం, పిట్టా శ్రీనివాస్, ముళ్లపూడి కాశి, యాళ్లబాబూరావు, గెడ్డం సూర్యారావు, అందుగుల రవి, కోనాల వీర్రాజు పాల్గొన్నారు.

మెరుగైన సేవలందించేందుకే పరిష్కార వేదిక



కొవ్వూరులో వినతులు స్వీకరిస్తున్న రిటైర్డు న్యాయమూర్తి, సీజీఆర్ఎఫ్ చైర్మన్ సత్యనారాయణ

కొవ్వూరు: విద్యుత్ వినియోగదారుల సమస్యలు సత్వరం పరిష్కరించాలన్న సంకల్పంతోనే సబ్ డివిజన్ లెవెల్ పరిష్కార వేదిక (కోర్టు)ను ఏర్పాటు చేశామని రిటైర్డు న్యాయమూర్తి, సీజీఆర్ఎఫ్ చైర్మన్ బి.సత్యనారాయణ అన్నారు. పట్టణంలో ఏపీఈపీడీసీఎల్ ఏడీఈ కార్యాలయం వద్ద శుక్రవారం నిర్వహించిన పరిష్కార వేదిక కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. వినియోగదారులను వినతి పత్రాలు స్వీకరించారు. పలు సమస్యలను అక్కడికక్కడే అధికారులకు సూచించి పరిష్కార మార్గాలు చూపించారు. ఈ పరిష్కార వేదిక ద్వారా 12 ఫిర్యాదులందాయన్నారు. వీటిలో కొవ్వూరు సబ్ డివిజన్ పరిధిలో ఐదు, గోపాలపురం, తాడేపల్లిగూడెం సబ్ డివిజన్ల పరిధిలో ఏడు సమస్యలపై వినతిపత్రాలు అందజేశారు.హెచ్‌వీడీఎస్‌లో పెద్ద ట్రాన్స్‌ఫార్మర్ల స్థానంలో చిన్న ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటు ప్రక్రియ తలెత్తుతున్న సమస్యలపై పలువురు రైతులు చైర్మన్ దృష్టికి తీసుకొచ్చారు. వినియోగదారుల పరిష్కార వేదిక మెంబర్ ఆఫ్ ఫైనాన్స్ శ్రీనివాస్, మెంబర్ ఆఫ్ ఇండిపెండెంట్ ఆర్.సురేంద్ర పాల్గొన్నారు. అంతకు ముందు ఏబీఎన్ అండ్ పీఆర్ఆర్ కళాశాలలో విద్యార్థులకు విద్యుత్ సమస్యలపై అవగాహన కల్పించారు. ఈఈ బి.వీరభద్రరావు, ఏడీఈ పి.ఆచార్యులు, ఏఈఈలు జగదీశ్వరరావు, సుంకర త్రిమూర్తులు, చౌటుపల్లి శ్రీనివాసరావు, జేఈలు పాల్గొన్నారు.

క్వారీ లారీ కార్మికుల వేతన ఒప్పందం ఖరారు



గౌరీపట్నంలో వేతన ఒప్పందంపై చర్చిస్తున్న క్వారీ యజమానులు, కార్మికుల సంఘం నాయకులు

దేవరపల్లి: క్వారీ లారీ కార్మికుల వేతన ఒప్పందం సమస్యకు పరిష్కారం లభించింది. క్వారీ యజమానులు, లారీ కార్మిక సంఘం నాయకుల మధ్య శుక్రవారం గౌరీపట్నంలోని యజమానుల సంఘం కార్యాలయంలో చర్చలు నిర్వహించారు. ఉదయం 10 నుంచి సాయంత్రం 6 గంటల వరకు చర్చించి వేతన ఒప్పందం చేసుకున్నారు. ప్రస్తుతం డ్రైవర్‌కు ఇస్తున్న నెల వేతనానికి అదనంగా రూ.3,400, హెల్పర్‌కు అదనంగా 1,700 కలిపి వేతనాలు అందించేందుకు అంగీకరించారు. ఈ వేతన ఒప్పందానికి మూడేళ్ల కాలపరిమితి. రోజువారీ బేటా రూ.40, నెలకు ఒక రోజు వేతనంతో కూడిన సెలవు, ఏడాది పాటు పని చేసిన కార్మికులకు ఒక నెల వేతనం బోనస్, జత బట్టలు ఇవ్వడానికి యజమానులు అంగీకరించినట్టు కార్మిక సంఘం నాయకుడు షేక్ మస్తాన్ తెలిపారు. సింగిల్ లారీపై పనిచేస్తున్న కార్మికులు శనివారం నుంచి సమ్మె చేస్తున్నట్టు ఆయన తెలిపారు. ఈ చర్చల్లో యజమానుల అసోసియేషన్ ప్రతినిధులు పి. సోమేశ్వరరావు, గౌరీబాబు, సూర్యనారాయణ రాజు, అనంతరెడ్డి, సముద్రారెడ్డి, పేపకాయల సత్యనారాయణ(బొజ్జన్న), కార్మిక సంఘం నుంచి పి. నాగేశ్వరరావు, సీహెచ్ రమేష్, దుర్గారావు పాల్గొన్నారు.

కోడ్ ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు



నల్లజర్లలో వీఆర్వోలు, పంచాయతీ కార్యదర్శులతో మాట్లాడుతున్న ఎంపీడీఓ

నల్లజర్ల: సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో మోడల్ కోడ్ ఆఫ్ కాండక్ట్‌ని ఉల్లంఘించే వారిపై తగు చర్యలు తీసుకోవాలని ఎంపీడీఓ నరేష్‌కుమార్ సూచించారు. మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం సాయంత్రం ద్వారకా తిరుమల, నల్లజర్ల మండలాల వీఆర్వోలు, పంచాయతీ కార్యదర్శులకు మోడల్ కోడ్‌ఆఫ్ కాండక్ట్‌పై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. అభ్యర్థులు సింగిల్ విండో సిస్టమ్‌లో దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. ఫ్లెక్సీలు, ర్యాలీలు, సభలు, సమావేశాలు, ఇతర ప్రచారాలకు సంబంధించి అభ్యర్థులు సువిధ యాప్ ద్వారా, ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చని, లేకుంటే నేరుగా అసిస్టెంట్ రిటర్నింగ్ ఆఫీసర్(తహసీల్దారు) వద్ద దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ఏప్రిల్ 18న ఎన్నికల నోటిఫికేషన్ వస్తుందని అప్పటి నుంచి నామినేషన్ల ప్రక్రియ ప్రారంభమవుతుందన్నారు. అభ్యర్థుల ప్రచార ఖర్చు 18వ తేదీ ముందు అయితే పార్టీ ఖాతాలో, ఆ తర్వాత అభ్యర్థి ఖాతాలో నమోదు చేస్తారన్నారు. ఎన్నికలకు సంబంధించి ఆన్‌లైన్‌లో వచ్చే ఫిర్యాదులపై తక్షణం స్పందించాలన్నారు. డిప్యూటీ తహసీల్దారు కిశోర్‌కుమార్, కంప్యూటర్ ఆపరేటర్ కే.యోహాను పాల్గొన్నారు.

ప్రశాంత ఎన్నికలకు సహకరించాలి

నిడదవోలు రూరల్: సార్వత్రిక ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించేలా ప్రతి ఒక్కరూ సహకరించాలని నిడదవోలు సీఐ కె.వెంకటేశ్వరరావు సూచించారు. మండలంలోని తిమ్మరాజుపాలెంలో స్థానిక పోలీసులతో పాటు కేంద్ర ప్రత్యేక భద్రతా బలగాలతో శుక్రవారం కవాతు నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ఎన్నికల కోడ్ అమలులో ఉండటంతో నిబంధనలు అతిక్రమించరాదన్నారు. గ్రామంలో అవాంఛనీయ సంఘటనలు జరిగితే పోలీసులకు సమాచారం అందించాలన్నారు. ఎస్సై పి.అప్పారావు, పోలీసులు పాల్గొన్నారు.

మదనగోపాలస్వామికి ప్రత్యేక పూజలు

తాళ్లపూడి: తాళ్లపూడిలో పెళ్లిళ్ల దేవుడిగా ప్రసిద్ధి చెందిన రుక్మిణి, సత్యభామ సమేత జగన్మోహిని మదనగోపాలస్వామి కల్యాణ మహోత్సవాలు ముగింపు సందర్భంగా శుక్రవారం భారీ అన్న సమారాధనను నిర్వహించారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో బజార్ సెంటర్‌లో ఏర్పాటు కార్యక్రమంలో సుమారు 4వేల మంది భక్తులు పాల్గొన్నారు. ఆలయ అర్చకులు గోవర్ధనం రాజగోపాల్, జనార్దన్ ఆధ్వర్యంలో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఉత్సవ కమిటీ చైర్మన్ సింహాద్రి జనార్దన రావు, గోకవరపు బాబులు, నక్కా చిట్టిబాబు, పరస రాధాకృష్ణ, గోకవరపు సూరిబాబు, కంకిపాటి బాబూరావు, కంకిపాటి సాయి, సాలస ఉమ, వాసవి క్లబ్ యూత్ సభ్యులు, ఆలయ కమిటీ సభ్యులు ఏర్పాట్లను పర్యవేక్షించారు.

కేశవస్వామికి వైభవంగా లక్ష తులసి పూజ



ఉండ్రాజవరంలోని కేశవస్వామి

ఉండ్రాజవరం: ఉండ్రాజవరంలో శ్రీదేవి, భూదేవి సహిత కేశవస్వామి కల్యాణ మహోత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా శుక్రవారం స్వామి వారికి అర్చకులు చక్రవర్తుల శేషాచలం ఆధ్వర్యంలో లక్షతులసి పూజ నిర్వహించారు. ముందుగా స్వామివారికి అభిషేకాలు, అమ్మవారికి కుంకుమ పూజలు నిర్వహించారు. ఆలయ ట్రస్ట్ చైర్మన్లు చిట్టూరి రామకృష్ణ, ట్రస్ట్ సభ్యులు, ఏవో మీసాల వెంకట్రావు, మహిళలు పాల్గొన్నారు.